చెట్టు అప్పా! నే విన్నాను అప్పా! నీళ్ళొదింది బొప్పాసిచెట్టు అప్పా!" అని లోకం అన్నట్టయింది, వరదలో కొట్టుకుపోతూ.

మేము చూస్తుంగందా! మాపాదాల క్రింద మట్టి ప్రవాహం లేదు. మాంచి! మిలమిలా! మెఱసిపోయే గంధ్రపుక జరజరా మంది. నేపరున్న చోటు చోటూ జరిగినట్టయింది!

మెలకువగొన్నాను! కలను కలకాలం నిలపాలని ఈకథ ఇలా వ్రాశాను.

.... .... .... .... ....

# ఐ మ్సు కు ష న్

కలుపుతీతలా, కొందరి కొందర్ని, ఈ ప్రపంచంలోంచి తీసేస్తే, లోకం కిన్నెరలోకమో, కింపురుషలోకమో కాగలదని నా నమ్మకము. అయితే ఆ కొందరితోపాటు కొన్ని కొన్ని అసహ్యాపుస్థలాలుకూడా అంతరించిపోవాలి. ఉదాహరణకు మదరాసు బక్కింగుహోము కాలువ. కాలువ ఎండిపోనక్కరలేదు. కంపు పోతే చాలు. ఎంత షోకేశాముక్కాగాడికైనా అదృశ్యం దరిశేలో ముక్కు మయ్యకమానదు. ఇలాగ్గానే ఒక్కొక్కచో స్యూయేజు ఒక్కొక్కతో "స్లమ్సు." ఇదంతా నిర్మూలనంచేసి నీటు కూర్చ లేనప్పుడు, ఈ వాయువిమానాల పరువుళ్ళ కయ్యేటటువంటి ఈప్రదర్శనాల వైభోగాల కయ్యేటటువంటి దూబరాఖర్చు ఎవరి కోసం, ఎందుకోసం? అని అనిపిస్తుంది. పట్నంలో ఏకనీటు, ఏకగోటు వెలయించినప్పుడే పట్నం అందం ఆనందమూను!

ఇలా లోలో అనుకుంటూ అరసికొంటూ పోతూన్నాను ఓ బస్సెక్కి ఓ పొద్దు. ఆ బస్సు కుషన్ యొక్క స్ప్రింగుకు నా ఉంగరాలజుట్టు " కాన్‌సెంట్రిక్ సర్కిల్సు " లా "పారము" అవుతూవుంటే. ఎదరబెర్తుమీద ఒక సగంలో దారిదిక్కున ఇద్దరు యువకులు " బుష్‌కోటు " వేషగాండ్రు మిసమిసలాడే నూనూగు మీసాల్తో కూర్చునివున్నారు తక్కిన సగం ఖాళీ. క్రిందనో ముసిలమ్మ తంబాకు నముల్తూ కూర్చునివుంది. బస్సు " టి. నగర్ " పెంపుకు నడుస్తూ వుంది.

ఓ ప్రాంతాన్ని ఒక " హాల్టు " దగ్గర ఇద్దరు యువతులు ఎక్కారు. చెలిపిన జుత్తు, జేగురు పెదవులు, సిందూరపు చెక్కిళ్లు, సఫేదు నుదురు, వాళ్ళు పొడుక్కుపొడుగు, పుష్టికి పుష్టి, కావరస్తూ బస్సుకంతకూ వెన్నెలబల్బు వేసినంతతేటు చలవకొల్పారు.

ఇద్దరు యువకులూ ఒక్కుమ్మడి, అంతరాత్మ జరిపినట్టు, జఠ్రున జరిగారు అంటుళ్ళాగాళ్ళలా మరోపెంపుకు. ఇద్దరూ ఒక్కసారే ! కూడా బలుక్కోకుండా సుమండీ ! " ఆటోమెటిక్ ఎనెర్జీ " అంటే అలా వుండాలి !

అయితే ఆ " ఏక్షన్ " లో కుషన్ సునువు " ఏక్షన్ " వగానికి సగంపైగా వుంది వుంటుంది ఈ రోజుల్లో, ఇప్పటి కాలపు బస్సులకు వెనుకటికాలపువాటికి చాలా తేడావుంది ! వీటి నిగనిగకు, ఎగరేతకు, ఎత్తుకు, ఏర్పాటుకు, మెత్తం దనంకు మరొక్కటి సాటిలేనేలేదు అనొచ్చు.

వెంటనే ఇద్దరు యువతులు ఖాళీలో " రెడీమేడ్

ఆ యువక యుగళికి ఆ యువతి యుగళికి మధ్యన కూర్చుంది. వెంటనే ఇద్దరు యువతులు ఒక్కుమ్మడిలేస్తూ పై తనాబీ గజం తోళ్ళు పట్టుకున్నారు. " ఏమమ్మా ! లేచిపోయినారు. అడోరు కూర్చున్నారుకందా అని కూర్చున్నాను " అంది ఆ ముసల్ది. అవి యిటు చూచేలో యువకులు ఇద్దరూకూడా లేచి అప్పటి కప్పుడే తనాబీగజంతోళ్ళట్టుకుని నిలబడిపోయినారు.

ముసీల్ది నిర్ఘాంతపోతూ వారివంక చూచింది. " మేం ! నిలబడగలం " అన్నారు వారు. ఆమె తన నల్లని ముడుతలు పడ్డ వణుకొణుకు చేతులతో ఆ బెర్తునంతనూ తడముతూ ఆప్యాయంగా రాస్తూ ఎదో ఆనందం పొందుతూవుంది. " నీవు సరిగా కూర్చో !" అన్నాడు కండక్టరు. ఆమె శతవృద్ధురాలు. " నాయనా ! నాగుడిసెలో నల్లటిరంగుకు ఈ మెత్తన లేదేం ? ఈ ఎగరెయ్యడం లేదేం ? దీనికింత ఎలావచ్చింది నాయనా !" అంది. " అది చీకటి ! నీగుడిసెలో చీకటి ! ఇది కుషన్ ! సరిగా కూర్చో !" అన్నాడు కండక్టరు. "వారు లేచిపోయినారేం నాయనా ?" అని అడిగింది. " అది వారి అన్యోన్యం కనపరుచుకునే మానవమర్యాద, ఎకెటిట్ ! వారిజోలి నీకెందుకు, నీవు నీసీటులో సరిగా కూర్చో. నిన్నెవరూ లెగ్గొట్టలేరు " అంటూ కండక్టరు ఈలేశాడు.

" నేను ఈనగరంలో కలుపుమొలకనే, కరువు మోడునే! కానియ్యండి ! నన్ను తీసిపారేశేవాళ్ళు మీరెవళ్ళాకారు. ఒక్క భగవంతుడే ! ఒక్క భగవంతుడే !" అంటూ ఆమె ఒక్క "తూంగు" ఒక్క విలాసపు కునుకు ఆ తన సీటులో ఆ బస్సు కుషన్‌మీద ఆ బస్సు నడకనే కనగలిగింది !